పత్రికాప్రకటన కాకినాడ జనవరి 25, 2020.

*ఎన్నికలవిధుల్లో ఉత్తమప్రతిభ కనుపర్చి గవర్నర్ చేతులమీదుగా అవార్డు స్వీకరించిన జెసి-2జి.రాజకుమారి.*

గత సాధారణ ఎన్నికల 2019లో విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనుబర్చిన జిల్లా జాయింట్ కలక్టర్-2 జి.రాజకుమారి రాష్ట్ర గవర్నర్ బిస్వాభూషన్ హరిచందన్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు.

జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం పురష్కరించుకుని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఎన్నికల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అవార్డులు అందజేసారు. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా జెసి-2 గా పనిచేస్తున్న జి.రాజకుమారి 2019 సాధారణ ఎన్నికల సమయంలో కాకినాడ రెవెన్యూడివిజనల్ అధికారిగా పనిచేస్తూ కాకినాడ సిటీ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారిగా పనిచేసారు. ఆ సమయంలో ఓటర్లలో అవగాహన కార్యక్రమాలు కల్పించడంతో పాటు సదస్సులు, ర్యాలీలు నిర్వహించి పెద్ద ఎత్తున ఓటర్లు నమోదైయె విధంగా కృషి చేసారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల నిర్వహణలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించుటలో తీసుకున్న చర్యలును రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తించి ఈమె సేవలకు అవార్డు ప్రకటించారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ చేతులమీదుగా 20వేల రూ.ల నగదు పురస్కారంతో పాటు ప్రసంసా పత్రం, మెమోంటోను జెసి-2 రాజకుమారి స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జెసి-2ను అభినందించారు.

( సమాచార శాఖచే జారీ)